


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 14, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-

# అన్నదాతలకు రూ.20,616.కోట్లు రుణమాఫీ

- 25.35 లక్షల మంది అన్నదాతలకు లబ్ధి
- రాష్ట్రాభివృద్ధికి సామాజిక న్యాయమే పునాది
- మహిళా సాధికారతే తెలంగాణ శక్తి
- న్యాయబద్ధ పురోగతి పొందడమే విజన్
- అభివృద్ధి, సమృద్ధికి తెలంగాణ దిక్సూచి కావాలి
- బడ్జెట్ భవిష్యత్‌కు రోడ్‌మ్యాప్

ఉభయసభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- బడ్జెట్ చర్చల్లో సభ్యులు ఆసక్తి, శ్రద్ధతో పాల్గొనాలని పిలుపు



**అక్షర విజేత,హైదరాబాద్:**

'తెలంగాణ రైతులు ఈ రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వారి స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తున్నది. మన ఆర్థిక వ్యవస్థను అది స్థిరపరుస్తున్నది. మన సాంప్రదాయాలను నిలబెడుతున్నది. వారిని ప్రోత్సహించి, ఉద్ధరించి, సాధికారత కల్పించడమే ప్రభుత్వ నైతిక కర్తవ్యం' అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పారు. అందుకే రాష్ట్రంలో రూ.20,616.89 కోట్ల రూపాయలతో రైతులకున్న రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేశామనీ, దీని ద్వారా ఇప్పటి వరకూ 25.35 లక్షల మంది లబ్ధి పొందారని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి సామాజిక స్యాయమే పునాది అని నొక్కి చెప్పారు. మహిళా సాధికారతే తెలంగాణ శక్తి అన్నారు. న్యాయబద్ధంగా పురోగతి సాధించడమే నిజమైన విజన్ అని నొక్కి చెప్పారు. బడ్జెట్ అంటే కేవలం ఆర్థిక కేటాయింపులు మాత్రమే కాదు..అది పటిష్ట, సుస్థిర తెలంగాణను రూపొందించడానికి, అభివృద్ధికి బాటలు వేసే రోడ్‌మ్యాప్ లాంటిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సమృద్ధికి తెలంగాణ దేశానికే దిక్సూచి కావాలని ఆకాంక్షించారు.

-మిగతా2లో

## ఎమ్మెల్సీ పదవులిచ్చి న్యాయం చేశాం

### ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం సీఎం రేవంత్

**అక్షర విజేత,న్యూఢిల్లీ :**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు.

-మిగతా2లో



## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం..

### మాజీ మంత్రి హరీశ్ రావు

వివరాలు2లో..

# అమృత్ పథకంలో ఖమ్మం రైల్వే స్టేషన్ రూ.25.41కోట్ల వ్యయంతో అభివృద్ధి



**అక్షర విజేత,ఖమ్మం**

రైలు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం అందించడానికి శరవేగంగా కొనసాగుతున్న పనులు భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ " (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40రైల్వే స్టేషన్‌లను రూ.2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023,ఫిబ్రవరి 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది.

-మిగతా2లో

## ప్రముఖ చాయ చిత్రకారుడు పిట్ల రాముకు సన్మానం

**అక్షర విజేత,ఏర్గట్ల:**

వేదాంత జ్ఞాన సభలలో భాగంగా మలయాళ స్వామి భక్త సమాజం మరియు 99వ శ్రీ సనాతన వేదాంత జ్ఞానసభ లు ఈనెల 10.11 .12 తేదీలలో మూడు రోజుల పాటు ఘనంగా ముంబై లోని జాంబురి మైదానంలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంకు చెందిన ప్రముఖ ఛాయాచిత్రకారుడు

-మిగతా2లో





## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం

**అక్షర విజేత,హైదరాబాద్:**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. 5 స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు.



## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ.. రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

**అక్షర విజేత,హైదరాబాద్:**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా రేపు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట

-మిగతా2లో

## చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



- చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్
- తెలంగాణ, హర్యానా సంస్కృతిని తెలియజేసేలా పిల్లలు తయారు చేసిన వంటకాలు
- భారతీయ సంస్కృతి ప్రతిబిమించేలా ప్రత్యేక వస్త్రధారణలో అలరించిన చిన్నారులు
- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్

9 లో

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం..

అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజా స్వామ్యబద్ధంగా పనిచేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అవమానించలేదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ సభ ప్రతి ఒక్కరిదని 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ కాదన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎందుకు నిరసన వ్యక్తం చేశారో సభను స్పీకర్ ఎందుకు వాయిదా వేశారో అర్థం కావడం లేదని చెప్పారు. స్పీకర్‌ను అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదన్నారు. స్పీకర్ ను కలిశామని, రికార్డులు తీయాలని అడిగామని చెప్పారు. 15 నిమిషాలు అయినా వీడియో రికార్డును స్పీకర్ తెప్పించలేదని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడకుండా బ్లాక్ చేశారని మండిపడ్డారు.

**అందరికి సమాన హక్కులు..**

మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారని, సభలో అందరూ సమానమే, అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. తాము స్పీకర్‌ని అమానించలేదన్నారు. నిన్న రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను డైవర్ట్ చెయ్యడానికి ఇవన్నీ మాట్లాడుతున్నారన్నారు.

## ఎమ్మెల్సీ పదవులిచ్చి న్యాయం చేశాం

**నిరూపించుకోవలసిన అవసరం లేదు ..**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా ? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్ లోనూ తాను పడనని చెప్పారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు.

**హైదరాబాద్ లో భారత్ సమ్మిట్ ..**

కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు.

**డీలిమిటేషన్ పై అఖిలపక్షం ..**

డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. అలాగే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు రేవంత్. దీనికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు.

**పంటలు ఎండుతుంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్స్‌లు**

పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజల ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమృత్ పథకంలో ఖమ్మం రైల్వే స్టేషన్

# రూ.25.41కోట్ల వ్యయంతో అభివృద్ధి

ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది. నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అవతరించింది.

రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా, రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

**ఖమ్మం రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం:**

భారతదేశం అంతటా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణలోని 40రైల్వే స్టేషన్లలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఒకటి. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్ 19వ శతాబ్దం నాటి గొప్ప చరిత్రతో నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్) ప్రాజెక్టులో భాగంగా స్థాపించబడి హైదరాబాద్‌ను విజయవాడతో అనుసంధాన్నిస్తుంది. బ్రిటిష్ కాలంలో సమీపంలోని గనుల నుండి బొగ్గు, సున్నపురాయి, ఇతర ఖనిజాలను రవాణా చేయడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం తర్వాత, నూతన రైళ్లను ప్రవేశపెట్టడంతో స్టేషన్ ప్రాముఖ్యత పెరుగుతూనే ఉంది.

ఖమ్మం రైల్వే స్టేషన్ ఢిల్లీ - చెన్నై, హైదరాబాద్ %-% విజయవాడ రైల్వే లైన్ల కూడలిలో వ్యూహాత్మకంగా ఉండి ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య ప్రయాణించే రైళ్లకు కీలక పాత్రను పోషిస్తుంది. ఈ స్టేషన్ సమీపంలోనున్న సింగరేణి కాలరీలు ఉండడం వలన బొగ్గుకు ప్రధాన రవాణా కేంద్రంగా పనిచేస్తూ సిమెంట్, ఉక్కు, కాగితపు పరిశ్రమలు వంటి అనేక పరిశ్రమలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహద పడుతుంది. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ దాదాపు రూ.25.41 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్ కండిషన్డ్ వేచియుండు గదులు, ఎస్కలేటర్లు, మెరుగైన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చెందుతోంది.

నాన్-సబర్బన్ గ్రేడ్-3 (ఎన్.ఎస్.జి-3)గా వర్గీకరించబడిన ఖమ్మం రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది.

కాజీపేటువిజయవాడ సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 29.64 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 12,988 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది.

ఖమ్మం స్టేషన్‌లో దాదాపు 83 రైళ్లు ఆగుతాయి.

ఈ స్టేషన్ ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు న్యూఢిల్లీ, హౌరా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, సికింద్రాబాద్ మరియు తిరుపతి వంటి అనేక గమ్యస్థానాలకు స్టాప్‌లను కలిగి ఉంది.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద**




**ప్రణాళిక చేయబడిన పనులు :**

స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి.

ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు.

ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 2 లిఫ్టులు %డ% 2 ఎస్కలేటర్ల ఏర్పాటు.

ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు.

ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు.

ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం.

వెయిటింగ్ హాల్ అభివృద్ధి.

స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం,ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల.

స్టేషన్ ప్రాంతాలలో కళలు మరియు సంస్కృతి చిత్రీకరణ.

ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి.

ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి.

అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు,ఇప్పటివరకు పూర్తయిన పనులు, జరుగుతున్న పనులు,

12 మీటర్ల వెడల్పు గల గ్యాంగ్‌వే తయారీ, నిర్మాణం అండ్ షీటింగ్ పూర్తి.

జనరల్ వెయిటింగ్ హాల్ పని పూర్తి.

రిటైరింగ్ గదులు ఫాల్స్ సీలింగ్ అండ్ ఫ్లోరింగ్ పూర్తి.

తాత్కాలిక బుకింగ్ ఆఫీస్ పని పూర్తి.

ప్లాట్ ఫారం-1 అండ్ ప్లాట్ ఫారం-2 పై 7 స్పాన్లలో సి.ఓ.పి-15 స్పాన్ల కోసం స్తంభాలు అండ్ పర్లిన్ల నిర్మాణం పూర్తి.

12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) ర్యాంప్‌ల తయారీ మరియు నిర్మాణం పురోగతిలో ఉంది

లిఫ్ట్‌లు, ఎస్కలేటర్‌లకు ఫౌండేషన్ పనులు అండ్ తయారీ పురోగతిలో ఉన్నాయి.

ఎ.సి లాంజ్ కోసం గోడల ప్లాస్టరింగ్ పనులు, సి.ఓ.పిల గట్టర్ ఫిక్సింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ..

## రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజ్యాంగ హక్కుల హననం గురించి.. అప్రజాస్వామికమైన పోకడల గురించి నిరసన తెలిపేందుకు రచించిన అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చాం. ఇక్కడికి వచ్చి చూస్తే.. ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం వద్దకు వెళ్లి కూర్చునేందుకు అవకాశం లేకుండా గేట్లు మూసేశారు. ఆ మహానుభావుడిని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. పేరుగొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా.. పేరుకేమో ప్రజాపాలన.. చేసేవన్నీ అప్రజాస్వామిక పనులు అన్నట్లుగా ఉంది' అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాల భంగంపై విమర్శల దాడి చేస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేక జగదీశ్‌రెడ్డిని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని మండిపడ్డారు.

**మా గొంతు నొక్కారు..**

'అవసరమైతే అన్ని స్పీకర్ చాంబర్‌లో ఒక సమావేశం పెట్టి ప్రతిష్టంభన తొలగించేందుకు ప్రయత్నం చేస్తారు. ఒకవేళ ఏదైనా మాట దొర్లిందని మీరు భావిస్తే మా సభ్యులు హుందాగా ముందుకు వచ్చి విచారం వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మేం తప్పు చేయలేదు. ఒక్క పొల్లుమాట మాట్లాడలేదు. అయినా సరే.. స్పీకర్‌పై ఉండే గౌరవంతో.. ఆ పదవిపై ఉండే గౌరవంతో మేం అవసరమైతే విచారం వ్యక్తం చేసి.. సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామని స్పీకర్, మంత్రికి చెప్పాం. కానీ, చేయని తప్పుకు మొత్తం సెషన్ అంతా జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. హరీశ్‌రావు రిపీటెడ్‌గా అడుగుతున్నారు. మా పార్టీ తరఫున మా వాదన చెప్పనివ్వాలని.. చెప్పేది వినండి అన్నా వినకుండా.. కాంగ్రెస్ పార్టీ సభ్యులు నలుగైదుగురితో మాట్లాడించారు. వారు చెప్పిందే వేదమని.. చెప్పిందే సత్యం అన్నట్లు బుల్డోజ్ ధోరణితో.. నియంతృత్వ పోకడలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయం తీసుకొని మా సభ్యుడి గొంతునొక్కారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## ప్రముఖ చాయ చిత్రకారుడు పిట్ల రాముకు సన్మానం

పిట్ల రామును వ్యాసా శ్రమ వ్యాస పీఠాధిపతులు పూజ్య శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణనందగిరి స్వాముల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛాయా చిత్రకారుడు రాము మాట్లాడుతూనాకు సన్మానం దొరకడం అదృష్టం గా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులతో పాటు భక్త సమాజం పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోని చదవాలి

**అక్షర విజేత, మోర్తాడ్.**

విద్యార్థులు మొదటి నుంచి ఒక ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్యం చేరుకోవడానికి ప్రతి రోజు ప్రణాళిక ప్రకారం సమయం కేటాయించి లక్ష సాధన కోసం శ్రమించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని మోటివేషనల్ స్పీకర్ తుమ్మల మహేష్ కుమార్ విద్యార్థులకు ప్రేరేపణ కలిగించారు. బుధవారం మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మోటివేషనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయము కావున చదువుతోపాటు, ఆరోగ్య విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చరవాణి కి అంకితమై సమయం వృధా చేయకుండా సమయం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏకాగ్రతతో చదివి వంద శాతం ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రేరేపణ కలిగించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు

# రూ.20,616.కోట్లు రుణమాఫీ

డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రత్యేక విజన్‌తో తెలంగాణ ముందుకెళ్తున్నదని కొనియాడారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భం గా బుధవారం అసెంబ్లీకి ఆయన వచ్చారు.అసెంబ్లీలోకి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచా ర్యులుతో పాటు పలువురు మంత్రులు గవర్నర్‌ను సావదానంగా ఆహ్వానించారు. శాసనసభ, శాసనమండలి సభ్యులనుద్దేశించి 35 నిమిషాల పాటు ఆయన ప్రసంగించారు.

**తెలంగాణ గుర్తింపు వారసత్వాన్ని గౌరవిద్దాం**

తెలంగాణ ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదనీ, భావోద్వేగాలకు, పోరాటాలకు, స్థిరత్వానికి, దృఢ సంకల్పానికి గుర్తుగా ఉందని జిష్ణుదేవ్ వర్మ అన్నారు. తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక ఉద్ధండులైన గద్దర్, గూడ అంజయ్య, బండి యాదగిరి, ఇతర ప్రముఖులను గౌరవిస్తోందన్నారు. తెలంగాణ గేయం 'జయ జయ జయహే తెలంగాణ' రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా ఐక్యమత్యానికి, స్థిరత్వానికి, సమిష్టి అభివృద్ధికి పిలుపునిస్తున్నదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఆత్మగౌరవానికి, సాధికారతకు చిహ్నంగా, పురోగమించే సమాజపు ఆకాంక్షకు ప్రతీకగా ఉందని కొనియాడారు.

**వరి ఉత్పత్తిలో తొలి స్థానం**

వరి ఉత్పత్తిలో దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధికంగా 260 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించినందుకు గవ్నరర్ సంతోషం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం కింద రైతులకు ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్న తీరును వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏటా 12 వేల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. రైతులకు సాగులో ఉపయోగపడేలా అత్యాధునిక ఆడియో, వీడియో విజువల్‌ను సమకూరుస్తూ 566 రైతు వేదికలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ కింద రైతులకు రూ.1,206.44 కోట్లు విడుదల చేశామన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కృష్ణా జలాల వాటా కోసం ట్రిబ్యునల్-2 సమక్షంలో వాదనలను రాష్ట్ర ప్రభుత్వం వినిపించిందన్నారు.

**మహిళలకు సాధికారత, రక్షణ, సమాన అవకాశాలు**

సమాజం పురోగతి సాధించాలంటే మహిళలకు సాధికారత, రక్షణ, సమాన అవకాశాలు అత్యావశ్యకమని గుర్తించి తమ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని గవర్నర్ తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.5005.95 కోట్లు ఆదా అయ్యాయనీ, ఈ పథకం గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని కొనియాడారు. మహిళా మిషన్ పాలసీ కింద లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో కోటి మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు క్యాంటీన్ల నిర్వహణ, స్కూల్ యూనిఫాం తయారీ, సోలార్ విద్యుత్ తయారీ వంటి బాధ్యతలను అప్పగించామనీ, ఆర్టీసీ అద్దె బస్సులకు ఓనర్లను చేశామని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం 50 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనకరంగా ఉందని చెప్పారు. రూ.500కే గ్యాస్ పథకం కింద 43 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతున్నదనీ, ఆ కుటుంబాలు ఇప్పటి దాకా రూ.433.2 కోట్ల సబ్సిడీని పొందాయని వివరించారు.

**క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతాం**

యంగ్ ఇండియా యూనివర్శిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ) ద్వారా ప్రపంచంతో పోటీపడేలా యువతలో నైపుణ్యాలను పెంపొందిస్తామని గవర్నర్ చెప్పారు. సివిల్ సర్వీస్‌కు ప్రిపేర్ అవుతున్న అర్హులైన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహకారమందించేందుకు రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తీసుకొచ్చామని చెప్పారు. నిష్పక్షపాత, సత్వర, సమర్థమైన రిక్రూట్‌మెంట్ విధానాలతో గతేడాది కాలంలోనే 55 వేల మంది కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విషయాన్ని గుర్తుచేశారు. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదనీ, ప్రపంచస్థాయి అథ్లెట్లను తయారు చేయడానికి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిందని తెలిపారు. సమగ్ర స్పోర్ట్స్ పాలసీ రూపొందించామన్నారు. 36 క్రీడా విభాగాల్లో సీఎం కప్-2024ను నిర్వహించామనీ, 2.96 లక్షల మంది అథ్లెట్లు పాల్గొన్నారని తెలిపారు.

**డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచాం**

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు డైట్‌చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. మెనూ చార్జీలను గణనీయంగా పెంచి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ద్వారా అత్యున్నత విద్య అందించబోతున్నామని చెప్పారు. విద్యావ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకే అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పర్యవేక్షణలో మహిళా సంఘాలు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు.

**సామాజిక న్యాయం అభివృద్ధికి పునాది**

సామాజిక న్యాయం తెలంగాణ అభివృద్ధి విధానానికి పునాదిగా ఉందని గవర్నర్ నొక్కి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే నిర్వహించామని తెలిపారు. ఆ సర్వే ద్వారా వచ్చిన సమగ్రమైన డేటాతో న్యాయబద్ధ, సమ్మిళిత సమాజాన్ని నిర్మించే దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. రాజకీయ, సామాజిక అసమానతలను తొలగించడంలో ఈ సర్వే దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఆ సర్వే ఆధారంగానే సామాజిక న్యాయం అందించే దిశగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం బిల్లును ప్రతిపాదించామన్నారు. దీనిద్వారా బీసీలకు విద్య, ఉపాధి, పాలనలో మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారంగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లును సైతం ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. దీని ద్వారా అత్యంత అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఎస్సీ కులాలకు రిజర్వేషన్ ప్రయోజనాలను మరింత న్యాయోచితంగా, సమతుల్యంగా అందించడమే బిల్లు లక్ష్యమని స్పష్టం చేశారు. ఫిబ్రవరి నాలుగో తేదీని తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం, చేనేత కార్మికుల కోసం తెలంగాణ చేనేత అభయ హస్తం పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రతి సామాజిక తరగతిని పరిగణనలోకి తీసుకోవడమే భవిష్యత్ తెలంగాణ విజన్‌గా ఉందని చెప్పారు.

**ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఆవిష్కరణల్లో తెలంగాణ అగ్రగామి**

ప్రపంచ పెట్టుబడుదారులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధాన్ని సులభతరం చేయడం వంటి అంశాలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నొక్కి చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)పై ప్రత్యేక దృష్టి సారించామనీ, వాటి కోసం ప్రత్యేక ఎకో సిస్టమ్‌ను తీసుకు రాబోతున్నామని తెలిపారు. వాటికి అనుబంధంగా ఫార్మాసూటికల్స్, ఎలక్ట్రానిక్స్, ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి





**అక్షరవిజేత మామడ:**

ఎన్ ఆర్ డిజిటల్ క్యాంపెయిన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం రోజున మండలం కేంద్ర ఉన్నత పాఠశాల పొన్కల్ మరియు కొరిటికల్ గ్రామాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న సుమారు రెండు వందల ఎనభై మంది విద్యార్థినీ, విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు నరేష్ రెడ్డి మరియు విజయ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరీక్ష ప్యాడ్లను మరియు పెన్నులను అందజేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మామడ మండల సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సరైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థానం వైపు కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలకు గ్రామస్థులు అందిస్తున్న సహకారం మరువలేదని పేద విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ల నుండి విద్యార్థుల కనీస అవసరాలు తీర్చే విధంగా గ్రామస్తులు సహాయం కొనసాగడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కాలగిరి గంగారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ భూమేష్ ,ఎంపీటీసీ రాజా రెడ్డి,శేఖర్,సుదర్శన్, గంగన్న, సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ రఫీ,భూమా రెడ్డి,వెంకట్. గ్రామ విడిసి సభ్యులు గ్రామ విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు.. పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నరేష్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి లను ఘనంగా సన్మానించడం జరిగినది.

# దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు

**జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి**
**జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలి**
**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బక్క యాదగిరి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో అత్యంత గౌరవమైన హెూదాలో ఉన్న స్పీకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. దళిత స్పీకర్ అయినందుకే ఆయనపై అగ్రకులానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి చిందులు వేయడం తగదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని ఎడల ఆయనను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళితులు అంటే గౌరవం లేదని మరోసారి అసెంబ్లీలో రుజువయిందని అన్నారు.

# దళితులకు వెంటనే పట్టాలి ఇవ్వాలి





**అక్షర విజేత మోమిన్ పేట్**

కేసారం గ్రామంలో 55 మంది దళిత, బలహీన వర్గాలు70ఏండ్లుగా 220ఎకరాలలో సాగులో ఉన్నారు ప్రభుత్వం వెంటనే పట్టాలి ఇవ్వాలి. ఎర్రజెండా సిపిఎం డిమాండ్లి రైతుల పొలాలకు పోకుండా దారులు మూసేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించిన హిలక్ వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామాములో సర్వే చెయ్యడం జరిగింది. దళితులు బలహీన వర్గాల పేదలు గత 70ఏండ్లుగా, 220 ఎకరాలలో ప్రభుత్వ, ఫారేస్టు భూములలో 55కుటుంబాలు సాగులో ఉంటూ పంటలు పండించు కుంటున్నారు. కొంతమందికి పట్టాలు ఇచ్చారు. ఇంక అనేక మంది కి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ భూములో ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న అక్రమ దరులపై ప్రభుత్వం నిర్వహించే చర్యలు తీసుకోవాలి. రైతులు పంట పొలాలకు పోకుండా దారులు బందు చేసి పేదలకు ఇబ్బందులు పెడుతున్నా హిళక్ వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. ఇండ్లు ఇండ్ల స్థలాలు కావాలని 609మంది దరఖాస్తులు చేసుకున్నారు అందరికీ ఇవ్వాలని కోరుతున్నాము. గ్రామంలో కరెంటు లో ఓల్టేజితో,ట్రాన్స్ ఫార్మర్ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్స్ , వాటర్ పైపులైన్ ఇబ్బందులు ఉన్నవి. స్మశాన వాటికకు దారి లేదు కరెంటు లైట్స్ వాటర్ సౌకర్యం కల్పించాలి. కమ్యూనిటీ హాల్ లైబ్రెరీ నిర్మించాలి. మొరిలి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు నిర్మించాలి. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ 4వారాల డబ్బులు చెల్లించాలి %ూ=ూ% పాకెట్స్ ఇవ్వాలి. మంచినీల్లు, మెడికల్ కిట్స్, పనిముట్లు ఇవ్వాలని,బిల్డింగ్ నిర్మాణ రంగా కార్మికుల 100మందికి పైగా అన్నారు అందరికి లేబర్ కార్డ్స్,ఇన్స్ రెన్స్ సౌకర్యం కల్పించాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లేనిచో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆనందం ప్రభాకర్ మనేయ్య మోగులయ్య కిష్టయ్య నర్సింలు సుకుమార్ ప్రకేశ్ రాములు శాంతయ్య చంద్రయ్య సంగమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 7మందికి రూ.12,000/- వేల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా,ఎంపీడీ వో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 07 మందికి ? 12,000/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ టెక్నీషియన్ డే

**నర్సింలును సత్కరించిన ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయిని ఉపాధ్యాయులు**
**ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అతి ముఖ్యమైనది**
**ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేషం**




**అక్షర విజేత గజ్వేల్ :**

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ డే ను ఘనంగా నిర్వహించారు. మర్కూక్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న జే. నర్సింలుని గురువారం ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేషం ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు,విద్యార్థిని విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశం మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు సేవలను కొనియాడారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులందరికీ రక్త పరీక్ష నిర్వహించి వారిది ఏ గ్రూపు నిర్ధారించాల్సిందిగా కోరారు. లయన్ రమణారావు మాట్లాడుతూ రోగికి సరైన వైద్యం , మందులు అందాలంటే ముందుగా ల్యాబ్ టెక్నీషియన్ రక్త నమూనాలను సేకరించి నిర్ధారిధారించాల్సిన అవసరం ఉంది. ఆ రిపోర్టుల ఆధారంగానే వైద్యులు సరియైన మందులను రాసి రోగాలను తగ్గించగలుగుతారు. కాబట్టి ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అతి ముఖ్యమైనదిగా తెలియజేస్తూ నర్సింలుని అభినందించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, పిఆర్టియు మండల ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు సరిగా విధులు నిర్వర్తించ కుంటే డాక్టర్ల ద్వారా సరైన వైద్యం మందులు అందవు కాబట్టి వారు కూడా ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. పద్మా రెడ్డి భూజాత, నరహరి ప్రసాద్ మాట్లాడుతూ లాబ్ టెక్నీషియన్ల విధులను సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిద్దయ్య, కృష్ణ, ఫౌజియా, శ్రీనివాసరావు రమణారావు, నరహరి ప్రసాద్,భూజాత, పద్మారెడ్డి, సిహెచ్. రమేష్, బుచ్చయ్య,కవితా మేడం,గణేష్ సార్ మాధవి మేడం,కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ శ్రీలత , జూనియర్ అసిస్టెంట్ మునీర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దిశ చాలా కీలకం

**సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం**
**తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు**
**గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి**
**లిమనిషి మనుగడకు చదువు, సంస్కారము,**
**క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం**
**గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా**






**అక్షర విజేత గజ్వేల్ :**

గీతాంజలి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకం ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు. డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకుసూచించారు. గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ పోలీస్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జాగృతి యువజన విభాగం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా జాగృతి యువజన విభాగం నాయకుడు రెహాన్ ఆధ్వర్యంలో సారంగాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 300 మందికి స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేశారు. గత పదేళ్లుగా కవిత జన్మదిన సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రెహాన్ తెలిపారు. జాగృతి నాయకులు అవంతిరావు, లక్ష్మీనారాయణ భరద్వాజ్, ఘనపురం దేవేందర్, ఆమేర్, ఇస్మాయిల్,శ్యామల సాయి కృష్ణ,పంచ రెడ్డి మురళి, హరీశ్,శోభవతి, సరిత,సందీప్, ఆకాశ్,శ్రీకాంత్,సంజీవ్,సంతోష్ పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీస్‌లకు మరింత బాధ్యతను పెంచుతాయి

పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి



అక్షర విజేత సిద్ధిపేట

యం. బాలగంగాధర్ తిలక్, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్ పొందారు. పోలీస్ స్టేషన్ బేగంపేట గురువారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, పాల్గొన్నారు.

# నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ



అక్షర విజేత గజ్వేల్

సిద్ధిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ను డిఐఈఓ కే.రవీందర్ రెడ్డి గురువారం రోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు వై.రాజు నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై.రాజు, ప్రధాన కార్యదర్శి కె. చక్రవర్తి, ట్రెజరర్ కె.వి కృష్ణారెడ్డి, ఇతర అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

గణపురం ఎస్ఐ రేఖ అశోక్



అక్షర విజేత ,గణపురం

గణపురం ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయనమాట్లాడుతూ

సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి



**ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి**
**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**
**లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**

అక్షర విజేత సిద్ధిపేట

శుక్రవారం రోజు హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడదు, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదు,యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు.వాహనాలు నడిపే క్రమంలో అతివేగం,రేష్ డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్,లాంటి కార్యక్రమాల ను యువత మానుకోవాలని సూచించారు.ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

**ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి**
**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**
**లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**

అక్షర విజేత సిద్ధిపేట

శుక్రవారం రోజు హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడదు, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదు,యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు.వాహనాలు నడిపే క్రమంలో అతివేగం,రేష్ డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్,లాంటి కార్యక్రమాల ను యువత మానుకోవాలని సూచించారు.ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



# దుండిగల్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్





అక్షర విజేత, దుండిగల్ :

కుత్బుల్లాపూర్,దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా కమీషనర్ రంగనాద్ పర్యటన బహదూర్ పల్లి ప్రైమ్ ఆర్క్ గృహ సముదాయం ను పరిశీలించిన కమీషనర్. కోర్టు ఆదేశాల మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు బబ్బాఖాన్ చెరువు నాలా కబ్జాపై హైడ్రా అధికారులు ఎట్టకేలకు నడుం బిగించారు. 2023 జూన్, సెప్టెంబర్ లో కట్టుకాలువ కనుమరుగు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు తేల్చారు. సదరు నిర్మాణ సంస్థకు నోటీస్ లు జారీ చేసిన అధికారాలు చర్యలు తీసుకోవడంలో వెనకడువేయడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.గ్రామ నక్ష ఆధారంగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ప్రైమార్క్ నిర్మాణదారుడు బబ్బాఖాన్ చెరువు నాలాపై కబ్జా చేసినట్లు గుర్తించి సమస్యను పరిష్కరించాలంటూ 2025 ఫిబ్రవరి 5న హైడ్రా అధికారులకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల ఆధారంగా గురువారం బహదూరపల్లి బబ్బాజాన్ చెరువు పరిసరాలు, ప్రైమార్క్ నిర్మాణ సంస్థ చేపట్టిన కట్టుకాలువ కబ్జాను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. ఇరిగేషన్, రెవెన్యూ, గ్రామస్తుల ద్వారా వివరాలు సేకరించిన కమిషనర్ వారంలోగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ అధికారుల సమన్వయ లోపంతో ఉద్దేశ పూర్వకంగా జరిగిన కబ్జా అన్నారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు కలిసి మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. వారంలోగా సమస్య పరిష్కారం కాకపోతే గ్రామ నక్ష ఆధారంగా హైడ్రా పద్ధతిలో సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందని

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన

**- విద్యావ్యవస్థను పటిష్టం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం**
**- లక్ష రూపాయల వ్యయంతో కోమటిబండ ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు అందజేసిన దాతను సన్మానించిన డీఈవో శ్రీనివాస్ రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయలవిలువైన బెంచ్ లను అందజేసిన ధూమ్ పద్మమ్మను ఆయన సన్మానించారు. అలాగే గ్రామానికి చెందిన ఉబ్బని ఆంజనేయులు విద్యార్థుల కోసం బహుకరించిన స్టీల్ వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితులు మారిపోయాయి అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రాథమిక విద్య నుండే చిన్నారులు ఇంగ్లీష్ లో మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రోత్సహించాలన్నారు. కార్పొరేట్లో వేల రూపాయలు ఖర్చుపెట్టి పొందే విద్య, వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు. విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలలో అన్ని రకాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలో అవసరమైన మౌలికవస్తులు కల్పించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అవసరాలు తెలుసుకొని గ్రామాలలో విద్యార్థులను ప్రోత్సహించడానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో పాఠశాలకు మరింత సహకార అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలీ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజుగౌడ్, నర్సింలు, మాజీ సర్పంచ్ తుమ్ శేఖర్ పటేల్, నాయకులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయు పాఠాలు బోధించారు




అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని శ్రీ క్షీరలింగేశ్వర ప్రాథమికొన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు అనంతరం. విద్యార్థులే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది.విద్యార్థులకు చక్కటి, వినూత్న మరియు ఆకర్షణీయమైన టిఎల్ఎం తో బోధన చేశారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా జిల్లా కలెక్టర్ గా పవిత్ర జిల్లా విద్యాధికారిగా శివ కేశవ,మండల విద్యాధికారిగా సాయికుమార్, ఎమ్మెల్యేగా రామ్ చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అనికేత్ మరియు ఉపాధ్యాయులుగా భవాని,శ్రావణి, రేణుక, మహేక్ కౌసర్, నాఫియా బేగం,అర్చన,శ్రావణి, తయాబ్, ప్రాణేష్, అటెండర్ ఓం రాథోడ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ చారి, ఉపాధ్యాయులు జీవన్,భీమ్,విజయలక్ష్మి, షహీన్ బేగం కళావతి,స్వాతి,మంజుల,సుచిత్ర ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేశారు.

# అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

**ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి**



అక్షర విజేత గరిడేపల్లి

అగ్ని ప్రమాదాల నియంత్రణ పై విద్యార్థులు అవగాహన కలిగి వుండాలని ప్రిన్సిపాల్ డా,జె.ప్రసన్న కుమారి అన్నారు గురువారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు ప్రసన్న కుమారి సూచనల మేరకు హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ వారితో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు.నిర్లక్ష్యంగా పొగతాగటం,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,వంట గ్యాస్ లీకేజీ ల వల్ల ప్రమాదాలు జరుగుతాయాన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా,నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.అగ్నిప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. అలాగే అగ్నిని నియంత్రించడం తమను కాపాడుకోవడంతో పాటు,ఇతరులను రక్షించడంపై మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఏదైనా అగ్నిమాపక అత్యవసర పరిస్థితిలో అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది రవి బాబు, ప్రశాంత్,నాగేష్,డిఓపి నరసింహరావు,ఉపాధ్యాయులు నాగరాజు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

గరిడేపల్లి ఎస్సై నరేష్



అక్షర విజేత గరిడేపల్లి

హెూళీ పండుగ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై నరేష్ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16 మందికి రూ.27,500/- వేల జరిమానా

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 16 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మందికి ? 27,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# యూసుఫ్ పేటలో వైభవంగా బండ్ల ఊరేగింపు

**ఆనవాయితీగా మొదటగా తిరిగే పట్లోళ్ల శశిధర్ రెడ్డి బండికి ఘనస్వాగతం**



అక్షరవిజేత,పాపన్నపేట

హెూళి కాముని పౌర్ణమిని పురస్కరించుకొని పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట లో గురువారం జరిగిన అనంత పద్మనాభ స్వామి జాతరలో శకట భ్రమణోత్సవం బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. ఆనవాయితీ ప్రకారం మొదటగా మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి బండి తిరగగా, మిగతా బండ్లు వాటిని అనుసరించాయి.మొదటి బండి పట్లోళ్ల శశిధర్ రెడ్డి బండికి ఘనస్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టి బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. రంగురంగుల చీరలు మెరుపు కాగితాలతో అలంకరించిన బండ్లు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బండ్ల ముందు డప్పు చప్పుళ్ళకు అనుగుణంగా భక్తులు యువకులు ఉత్సాహభరితంగా డాన్సు చేస్తూ చిందులేశారు. జాతర సందర్భంగా తినుబండారాలు, బొమ్మల షాపులు,కుంకుమ, ఇతర తదితర షాపులు వెలిశాయి. బండ్ల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.





## ఏనాడు రైతుల గోస పట్టించుకోని మాజీ ఎంఎల్ఏ రవి శంకర్

నిరంతరం రైతుల గురించి తపత్రేయ పడే నాయకుడు మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం
చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గ మాజీ ఎంఎల్ఏ రవి శంకర్ మీరు 5 సంవత్సరాలు అధికారం లో వున్నప్పుడు ఏ ఒక్క రోజు అయిన రైతుల గురించి పట్టించుకోన్నవ ఇప్పుడు పదవి పోగానే రైతులు గుర్తుకు వచ్చారా మీకు మీరు అధికారం లో వున్నప్పుడు నారాయణపూర్ జలాశయం నుండి మీరు సంవత్సరానికి ఇచ్చింది కేవలం 2 సార్లు మాత్రమే ఆ రెండు సార్లు కూడా మా మేడిపల్లి సత్యం రైతుల కష్టాలు తెలుసుకొని అప్పుడు ధర్నాలు చేస్తే గానీ మీరు నీళ్లు విడుదలచేయలేదు కానీ మా మేడిపల్లి సత్యం నిరంతరం రైతుల మేలు కొరకే పని చేస్తున్నారు ఇప్పుడు మేము అధికారం లో వున్నప్పటి నుండి నారాయపూర్ జలాశయం నుండి రైతులకు ఎప్పుడు అవసరం వున్నా ఎప్పటికప్పుడు నీళ్లు విడుదల చేసిన ఘనత మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ది మీల రైతులను మోసం చేసే ప్రభుత్వం మది కాదు రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజక రైతుల కోసం రాత్రింబవళ్ళు కష్టపడ్డ కష్టపడుతున్న నాయకుడు మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మీరు అధికారం లో వున్నప్పుడు అదే అబద్ధాలతో పూట గడుపుకున్నారు అధికారం కొల్పోయాక కూడా మీరు మీరు అదే దోరణిలో వున్నారు ఒకటి గుర్తుపెట్టుకోండి చొప్పదండి అభివృద్ధి అంటే మేడిపల్లి సత్యం ,మేడిపల్లి సత్యం అంటే చొప్పదండి అభివృద్ధి అని పేర్కొన్నారు

# 17న పాపన్నపేట తైబజార్- గింజల బజార్ టెండర్లు

## పంచాయతీ ఈఓ నయీమ్

అక్షరవిజేత, పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఈనెల 17న తైబజార్– గింజల బజార్ టెండర్లకు సంబంధించి వేలం పాటలను నిర్వహిస్తామని పాపన్నపేట గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి నయీమ్ తెలిపారు. మెదక్ డి ఎల్ పి ఓ స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో వేలంపాటలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 17న ఉదయం 10 గంటలకు పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగే టెండర్ల వేలంపాటల కార్యక్రమానికి ఆసక్తిగల టెండర్ దారులు హాజరుకావాలని ఈఓ నయీమ్ కోరారు.

# లింగాల జోగారెడ్డి మృతదేహానికి ప్రముఖుల నివాళి.

## సీనియర్ కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి.... చైర్మన్ రాఘవరెడ్డి



అక్షరవిజేత:రఘునాథపల్లి:

రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ లింగాల జోగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన మృతదేహానికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి... ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి... జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు...అనంతరం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం పని చేసిన నాయకుడు లింగాల జోగా రెడ్డి అని అన్నారు... ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు ఇమెయిల్ రాజు. మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్.. లింగాల విష్ణువర్ధన్ రెడ్డి.. గ్రామ శాఖ అధ్యక్షులు అబ్బాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి... మేకల నరేందర్... గంగిడి నరసింహారెడ్డి... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొళ్లరవి గౌడ్... గాదె మహేందర్ రెడ్డి... మండల మాజీ ప్రజాప్రతితులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండికి చెందిన ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్యలు





అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండలం కు చెందిన ఇద్దరు వ్యక్తులు గురువారం వేరువేరు ప్రాంతాల్లో వేరు వేరు కారణాలవల్ల ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు రుక్మాపూర్ కు చెందిన పూసల రోహిత్ 17 సంవత్సరాలు కరీంనగర్ లోని ఒక జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతూ పరీక్షలో ఫెయిల్ అవుతానని భయంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు అని చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. అలాగే చొప్పదండి కుమ్మరి వాడకు చెందిన తాళ్లపల్లి అమృతవ 70 సంవత్సరాలు ఉరివేసుకు కొని ఆత్మహత్యకు పాల్పడ్డారనితెలిపారు.

# ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు

## అవంచానియా సంఘటనలు జరగకుండా పండుగలు జరుపుకోవాలి

## రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి....




అక్షర విజేత,రఘునాథపల్లి....

ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హెూలీ వేడుకలను జరుపుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి కోరారు... గురువారం ఆయన మాట్లాడుతూ.... హెూలీ వేడుకల్లో సంప్రదాయ రంగులు వాడాలని పండుగలు సంతోషాన్ని నింపాలి కానీ విషాదాన్ని నింపకూడద అన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని ఆయన అన్నారు. లోతైన చెరువులలో కుంటాల్లో ఈత కొట్టడానికి వెళ్లవద్దని ఆయన సూచించారు. రూరల్ పరిధిలోని రఘునాథపల్లి... లింగాల ఘన్పూర్.. చిల్పూర్ మండలం ప్రజలకు హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

# ఏడుపాయల్లో వైభవంగా శ్రీవనదుర్గాదేవి పల్లఖీ సేవ

## దుర్గమ్మ కు పట్టువస్త్రాలను సమర్పించిన ఈఓ చంద్రశేఖర్



అక్షరవిజేత,పాపన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర పౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ గర్భాలయంలో మూలవిరాట్– ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి ఆలయ ఈఓ చంద్రశేఖర్ పట్టువస్త్రాలు ను సమర్పించగా, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు, వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయం నుండి రాజగోపురం మీదుగా అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయంతో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ,పార్థీవ శర్మ,మురళీ మనోహర చారీ,రాజశేఖర్,రామారావు,

పవన్,నాగరాజు శర్మ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్, నాయికోటి రవికుమార్, ప్రతాప్ రెడ్డి,బ్రహ్మచారీ, దీపక్



రెడ్డి, యాదగిరి,మహేశ్,నరేష్,

సాయిబాబా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.

# గజ్వేల్ మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 585వ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు కుమ్మరి సంఘం నాయకులు గజ్వేల్ పట్టణంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కుమ్మరి సంఘ నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే తెలుగులో రామాయణాన్ని రచించిన కుమ్మరి బిడ్డ కవయిత్రి మొల్ల స్ఫూర్తి దాయకమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి మరియు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులకి గజ్వేల్ మండల కుమ్మరి సంఘం పనులు త్వరగా పూర్తి కావాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి గజ్వేల్ మండల అధ్యక్షుడు నాగపురి బాబు, ప్రధాన కార్యదర్శి తొవ్వల యాదగిరి, కోశాధికారి నాగపురి మహేష్ ,ఉపాధ్యక్షులు కొలిచేల్మె మల్లేశం, సత్యనారాయణ ,వడ్డేపల్లి యాదగిరి ,కానుగుల విట్టల్, కొలిచేలిమె స్వామి, బాయికాడ యాదగిరి దాకురి వీరేశం, సింగాటం నాగులు,సింగాటం రాములు కుక్కునూరి శేఖర్ , టీచర్ సింగాటం కరుణాకర్, ఎనగంటి దశరథం,ఇనగంటి మల్లేశం దాకూరి బాలచంద్రం నాగరాజు ఆర్ఎంపి, కొలిచెలమే నరేష్, కొండల్, కొలిచెలిమే, నరేష్,బోనకొండ స్వామి నాగపూర్ సిద్ధులు, శ్రీగిరిపల్లి నర్సింలు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఆదరణకు నోచుకోని ప్రకృతి రంగులు!

## హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్!!





అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ హెూలీ' రుతువుల మార్పు వేసవి ప్రారంభాన్ని సూచిస్తుంది అని అన్నారు. అంతేగాక హెూలీ పండగ రోజు పాత పగలు, మనస్పర్థలు మరచి పరస్పరం ఒకరినొకరు అర్థం చేసు కునే పండగగా భావించి ఆనందోత్సహాలతో రంగులు చల్లుకుంటారు. ప్రకృతి రంగుల స్థానంలో ప్రస్తుతం కృత్రిమ రంగులు ప్రవేశించాయి. పట్టణాల్లోనే కాక గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రకృతి రంగులు ఆదరణకు నోచుకోలేక పోతు న్నాయి. మార్కెట్లో లభ్యమవుతున్న కృత్రిమ రంగుల కారణంగా పట్టణాల్లో రంగుల తయారీకి ఉపయోగించే మోదుగు పువ్వు ఆదరణకు నోచుకో వటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో మోదుగు పువ్వు విరివిగా లభ్యమవుతున్నా నేటి తరం యువకులు కెమికల్ రంగులతోనే హెూలీ ఉత్సవాలు జరుపుకుంటున్నారు. గతంలో హెూలీ వస్తుందంటే వారం రోజు ల ముందు నుంచే మోదుగు పువ్వులు, ఆకులను ఉడకబెట్టి రంగులు తయారు చేసేవారు. ఇలా తయారుచేసిన రంగులతోనే గ్రామీణ ప్రాంత వాసులు హెూలీ ఉత్సవాలు జరుపుకొనే వారు. క్రమ క్రమంగా అడవులు అంతరిస్తూ మోదుగు పువ్వులు లభ్యంకాక పోవటం, రంగుల తయారీకి శ్రమిం చాల్సి రావటంతో ఎక్కువ మంది ప్రస్తుతం కెమిక ల్స్ రంగులను ఉపయోగిస్తున్నారు. ప్రకృతి రంగులు దొరక నందున పట్టణ వాసులు కెమికల్స్ వాడుతుండగా గ్రామీణులు సైతం కెమికల్స్ రంగులపై మక్కువ చూపుతు న్నారు. రంగుల బదులు కొంతమంది యువత నల్లటి ఆయిల్, పెయింట్లు, కోడిగుడ్లు, టమాటాలు, కుంకుమ, పసుపు, సున్నంతో తయారుచేసిన రంగులు, క్రూడ్ ఆయిల్,వంటివాటితో హెూలీని జరుపుకుంటు న్నారు. ఇలాంటి వ్యర్థ పదార్థాలను ఉపయోగిస్తు న్నందున గ్రామాల్లో అక్కడక్కడ ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. దీంతో పాతపగలు మరచిపోయి పరస్పరం ఒకరినొకరు అర్థం చేసుకునే హెూలీ పండగ సందర్భంగా కొత్త పగలు వస్తున్నాయి. తద్వారా ఉల్లాసపూరిత వాతావరణంలో రంగుల పండగ జరగటం లేదనేది నిత్యసత్యం.

### ఏఏఏరసాయనిక రంగులతో జాగ్రత్త అవసరం : ఏఏఏఏ

హెూలీ రోజు రసాయనిక రంగుల వాడకంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ రసాయనాల ప్రభావంతో చర్మ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. ఇవి నేరుగా కండ్లలో పడితే కళ్లు ఎరుపె క్కడం, అంధత్వం బారిన పడే ప్రమాదం ఉంది. అస్తమా, కిడ్నీ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రసాయనాలు కలిపిన రంగులతో హెూలీ ఆడితే శరీరంపై ఎక్కువ సేపు ఉండనీయకుండా చల్లని నీటితో సాధ్యమైనంత తొందరగా శుభ్రం చేసుకోవాలి. హెూలీ ఆడడానికి ముందు ముఖానికి మాయిశ్చరైజ్, తలకు నూనె రాసుకోవడం ద్వారా రంగులు శరీరంలోకి ఇంకవు.

### ఏఏసహజ రంగుల వాడకమే ఉత్తమం :ఏఏ

హెూలీ పండుగ రోజు సహజ రంగులను వాడడం ఉత్తమం. చిన్నపిల్లలను రసాయనిక రంగులకు దూరంగా ఉంచాలి. సహజ సిద్ధమైన పర్యావరణ హితమైన రంగులు చల్లుకుంటే మంచిది. గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా దొరికే మోదుగు పూలను తెంపి నీళ్లలో వేసి ఉడికించి రంగును తయారు చేసి ఇవ్వాలి. ఈ రంగు నీళ్లు వాడడంతో శరీరానికి ఎంతో ఉపయోగకరంగా, ఆయుర్వేదంగా పని చేస్తాయి. వీటితో పాటు బుక్కా, గులాల్, పసుపును వాడితే బాగుంటుంది. అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు

**నారాయణ పేట**
**మాజీ శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి**



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోళీరూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు. జిల్లా, నారాయణ పేట నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి హోలీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నెల నవరాత్రుల్లో సాగే చిన్నారుల జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పిల్లా పెద్దా తేడాలేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హోళీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు.

దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి..

బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతి కార్యాచరణ, తెలంగాణలోని దళిత బహుజన, సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని నారాయణ పేట శాసన సభ్యులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు స్పష్టం చేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూరు

ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక సిపిఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులుగా అఖిల్ , జిల్లా కలెక్టర్ గా ప్రణీత, జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్య, మండల విద్యాశాఖ అధికారిగా కార్తీక్, ఎంతో చక్కగా వారి విధులను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా 17 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు చక్కని బోధనను ఈరోజు అందించడం జరిగింది. ప్రపంచంలో ఉన్న అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, అలాంటి ఉపాధ్యాయ వృత్తిని ఒక్కరోజు పోషించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తెలపడం జరిగింది. భవిష్యత్తులో మేము కూడా మంచిగా చదివి ఉపాధ్యాయ వృత్తిని చేపడతామని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురునాథ్, ఉపాధ్యాయులు భాస్కర్ ,గోపాల్ ,శిరీష, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి సవాల్ విసురుతున్న నిశ్శబ్ద రాక్షసి మూత్రపిండాల వ్యాధి

**- మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,**
**మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి..**






అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ సెంటర్లో వై యస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వరల్డ్ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తో కలిసి కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

– ఆదునిక సమాజంలో ఆహారపు అలవాట్లు,అన్ని రకాల కాలుష్యాల వల్ల మనిషిలో అంత్యంత ముఖ్యమైన మూత్రపిండాలు విఫలం అవుతుండడం చూస్తుంటే మానవాళి మనుగడకు సవాల్ గా కనబడుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

– మూత్ర పిండాల సమస్యతో బాధపడబోతున్న వారి సంఖ్య పెద్ద ఎత్తున పెరగడం ఆందోళనకరం గతంలో 50 సంవత్సరాలకు పైగా వ్యక్తులకు ఈ మూత్ర పిండాల ముప్పు ఉండేదని,కానీ నేడు పుట్టిన బిడ్డ నుండి 20 సంవత్సరాల యువకులు ఈ పెను బూతానికి బలైపోతున్నారని తెలిపారు. బీపీ,షుగర్ వంటి వ్యాదులు,శారీరక శ్రమ చేసే వారు నిర్వారణ కొరకు ఇష్టారీతిన మందుల వాడకం వల్ల మూడు, నాలుగేళ్ల వ్యవధిలోనే మూత్ర పిండాలు పూర్తిగా చెడిపోయే స్థితికి చేరుకుంటున్నాయి. సమస్య పట్ల అవగాహన కలిగి ఉండి, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పక టెస్ట్ లు చేయించుకోవడం,ఆరోగ్య కరమైన జీవన విధానం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యకు కొంతలో కొంత అరికట్టగలమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ డాక్టర్ ప్రసాద్ డయాలసిస్ ఇంచార్జీ వెంకట రామ్ రెడ్డి, డయాలసిస్ సెంటర్ డీఈవో హరి,టెక్నీషియన్స్ నూర్జహాన్ నాయకులు రాజశేఖరరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీల శిక్షణ శిబిరం

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఆదివాసీల శిక్షణ శిబిరం**
**జాతీయ ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం**
**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసి అధ్యక్షుడు లింగం నాయక్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఆదివాసీలు ఆర్థిక సామాజిక విద్యా వైద్య రాజకీయ రంగాలలో రాణించేందుకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసి అధ్యక్షుడు లింగం నాయక్ అన్నారు. ఆదివాసీల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు గురువారం జిల్లా కేంద్రంలో జాతీయ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు ఆదివాసీలలో చైతన్యం కలిగించేందుకు ఈనెల 17 18 19 తేదీలలో హరిత రిసార్ట్ నందు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయనైనదని ఆయన వివరించారు ఈ శిక్షణ శిబిరానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లాకు శాసనసభ్యులు ఆదివాసి ప్రముఖ నాయకులు తదితరులు హాజరుకానున్నారు.

# ఘనంగా లార్డ్స్ స్కూల్ వార్షికోత్సవం









అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ లార్డ్స్ బడంగ్పేట్ వినాయక హిల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్కూల్ వార్షికోత్సవ వేడుకలు రిథమ్ 2025. లార్డ్స్ విద్యా సంస్థలు మొదలుకొని 20 సంవత్సరాలు ముగించుకున్న శుభ తరుణంలో లార్డ్స్ యాజమాన్యం, చైర్మన్ శ్రీ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీ బెర్లు శ్రీనివాస్ రెడ్డి , లార్డ్స్ డైరెక్టర్ శ్రీమతి శ్రీలత, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్టర్ మెంబర్, సైకాలజిస్ట్ అయిన శ్రీ సిహెచ్ శేష విచ్చేశారు .వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలను పెంచే విధానం గూర్చి తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. పిల్లలు చెప్పిన మాటలు వినకుండా నిజా నిజాలు తెలుసుకొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మమేకమై పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని వారు కోరారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ సుధాకర్ బండారి మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికారంతో కూడిన ఆహారంతో పాటు వారిని ఎల్లవేళలా కనిపెడుతూ మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉంచేలా చూడాలని సూచించారు. లార్డ్స్ చైర్మన్ శ్రీ సిద్ధల బీరప్ప, మాట్లాడుతూ స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే 300 మంది విద్యార్థులకు పై అడ్మిషన్స్ అయ్యాయని, లార్డ్స్ స్కూల్ ఎంచుకున్నందుకు అందరి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ విద్యాసంస్థల ప్రారంభం 300 మంది విద్యార్థులతో మొదలై నేడు పది బ్రాంచ్ లకు విస్తరించి పదివేల మంది మధ్యతరగతి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతోషించారు. ఈ విజయానికి కారణమైన అన్ని బ్రాంచీల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలల్లో ఉన్నతమైన విద్యతోపాటు మంచి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు, కరాటే,కాలిగ్రఫీ వంటి శిక్షణలు కూడా పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. లార్డ్స్ డైరెక్టర్ శ్రీమతి సిద్దాల శ్రీలత గారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి నడవడి నేటి కాలంలో పోటీ పడే తత్వం పెంపొందించడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారు ఇందుకు తల్లిదండ్రుల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అయోధ్య చారి, మాట్లాడుతూ మధ్యతరగతి పిల్లలకు మంచి విద్యతోపాటు అన్ని రంగాలలో ఎదిగేలా తీర్చిదిద్దుతున్న లార్డ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి, ఎక్స్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ దీపికా శేఖర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ ఫేస్ వన్ యాదగిరి గౌడ్, బిజెపి ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ శివారెడ్డి , లార్డ్స్ వెల్ఫేషర్ పురుషోత్తం రెడ్డి,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ బి. సతీష్ కుమార్ , వినాయక హిల్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి జ్యోతిర్మయి , అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, ఇన్చార్జెస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లలు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని వీక్షించి పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.



# కడుపునొప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య

**అక్షర విజేత గజ్వేల్**



జగదేవపూర్ మండలం లోని మునిగడప గ్రామానికి చెందిన నర్రా ప్రవళిక తండ్రి. బాలేష్,వయస్సు 14 సంవత్సరాలు, ప్రస్తుతం మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతుంది.గత కొద్ది రోజులనుండి సదరు ప్రవళిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుంది.గతంలో డాక్టర్ ని సంప్రదించినప్పటికీ తాత్కాలికంగా ఉపశమనం తప్ప ఆమె నొప్పి పూర్తిగా తగ్గలేదు మరియు అప్పుడప్పుడు తరచు నొప్పితో బాధపడుతూ ఉండేది

అదేవిధంగా గురువారం రోజు తేదీ.13.03.2025 ఉదయం మళ్ళీ తీవ్రమైన కడుపు నొప్పి రాగ, ఆమె తన తండ్రికి తెలియచేయగా, కొద్దిసేపట్లో హాస్పిటల్ కి వెళ్దాం నేను బయటకి వెళ్ళొస్తా అని బయటకి వెళ్ళగా, అట్టి సమయంలో ఇంట్లో ఎవరు లేనందున కడుపు నొప్పిని భరించలేక అందాద ఉదయం 8.30 గంటలకు ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కి చున్నీ సాయంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయింది, కొద్దిసేపటికి తల్లి వచ్చి ఇరుగుపొరుగు వారి సాయంతో తలుపులు తెరిచి ప్రభుత్వ హాస్పిటల్ గజ్వేల్ కి తరలించిగా అప్పటికే ఆమె మృతి చెందినది అని డాక్టర్ తెలియచేశారు.తన కూతురు కడుపునొప్పి భరించలేకనే ఆత్మహత్య చేసుకొని చనిపోయింది అని తండ్రి నర్రా బాలేష్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్టు జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ తెలియచేశారు.

# మార్చి 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలి

**విద్యాశాఖ నిబంధనలు పాటించని యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం(టి పి టిఎఫ్)ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు డిమాండ్**

**అక్షర విజేత ఖమ్మం(అర్బన్ ఖమ్మం :**

మార్చి నెల 15వ తారీకు నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ లో ఒంటిపూట బడులు క్రమం తప్పకుండా నడపాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకోప్పు రామారావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేటు స్కూల్ కచ్చితంగా పాటించాలని,ఈ నెల 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలని అన్నారు.విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు పరచాలని,ఆదిశ గా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం కంటే,ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉన్న దృష్ట్యా,స్కూల్ విద్యార్థులు ఎండ తీవ్రతలను తట్టుకునే విధంగా ఆయా స్కూల్ ల్లో మంచినీరు ఏర్పాటు,చిన్నపిల్లలకు వడ దెబ్బలు తగలకుండా

ఓ ఆర్ ఎస్ ద్రావణం ఏర్పాట్లు యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని వారిని కోరారు.జిల్లాల్లో కొంతమంది విద్యాశాఖ అధికారులు స్కూల్ యాజమాన్యాలతో కుమ్మక్కై పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు సహకరిస్తున్నారని,అట్టి విద్యాశాఖ అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ



అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు,నాగరాజు ఎస్. చౌదరి,సురేష్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జాజిరి ఆఖరి రోజు చిన్నారుల కోలాహలం

## ఆకర్షించిన చిన్న పిల్లల పాటలు



**అక్షర విజేత ,గణపురం**

గణపురం మండల కేంద్రంలో జాజిరి సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో కామడ చివరిరోజైనా జాజిరి జాజిరి జాజిరి తాత ఈరన్న బల్లి కొండ అని పాటలు పాడుతూ చిన్నారులు గణపురం వ్యాపారస్తులు వద్ద పాటలు పాడుతూ తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే విధంగా చివరి రోజు కోలాహలంగా కామడ పూర్తి రోజు సంతోషంగా జాజిరిపూర్తి చేయడం జరిగింది. జాజిరి చివరి రోజు చిన్నారుల కోలాహలం తో వ్యాపారస్తులు ఎంతో ఆనందంగా తమకు తోచిన విధంగా పిల్లలకు డబ్బులు ఇస్తూ ఆనందపడుతూ ప్రతి సంవత్సరం జాజిరి ఇదే విధంగా జరగాలని కోరుకున్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు



**ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం**



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

విద్యార్థినీ విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం విద్యార్థులకు సూచించారు.

కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జోగన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నేతృత్వంలో గురువారం ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పెన్సిళ్లు అందజేశారు. అనంతరం సైదు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయాలని మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులలో ప్రేరణ కలగజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యుడు అంబటి వెంకటరాజం మాట్లాడుతూ జీవితంలో గొప్పగా ఎదిగిన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం జోగన్ పల్లి పదవ తరగతి విద్యార్థులకు100% ర్యాంకు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అంబటి వెంకట్రాజం పేర్కొన్నారు. వెంకట్ రాజం ప్రధానోపాధ్యాయులు ఇదివరకు చేసిన పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమ కుటుంబ సభ్యుల కంటే ఎక్కువ కేర్ తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని లోపాలు గమనించి అందరిని ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి చోట 100% రిజల్ట్ రావడానికి తీవ్రంగా కృషి చేసినట్లు పలువురు వెంకటరాజం ను అభినందిస్తున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో విద్యార్థులు చేసిన అద్భుత నృత్య ప్రదర్శనలు చేసిన వారికి కూడా పరీక్ష ప్యాడ్స్ పెన్నులు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడుమల భూమారెడ్డి, పోతవేణి రాజశేఖర్, ముత్యపు రాజశేఖర్, కనికారాపు రాజేశం, పాఠశాల ఉపాధ్యాయల, కామిని లక్ష్మణ్, మహమ్మద్, పసియుద్దీన్,, తునికి వెంకట సుదీర్, సిహెచ్ యుగధర్ రాజ్, బక్కశెట్టి తిరుపతి, అక్క జ్యోతి లక్ష్మి,,పాలకుర్తి రామ్ నరేష్, పాల్గొన్నారు.

# హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలి

**రోడ్లపై గుమి గుడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవు... జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే...**

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



హెూలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం, పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హెూలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన, చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చిన, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

# హర్యానా సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థుల వేషధారణ

**తెలంగాణ, హర్యానా వంటకాలతో సనుగుల పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...**





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

హర్యానా సంస్కృతిని ప్రతిబింబించేలా సనుగుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వివిధ వేషాధారణలో అందర్నీ అలరించారు. గురువారం చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ హర్యానా వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సనుగుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సంప్రదాయ వంటకాలను ప్రదర్శిస్తూ వంటకాల తయారీ విధానం, వాటిలో ఉండే పోషక విలువలు, అవి తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాల గురించి తోటి



విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాలలో జొన్న గడక, మక్క గడక, అంబలి, రాగి సంకటి, బెల్లం బువ్వ, చక్కెర పొంగలి, బెల్లం ఉండలు, అరిసెలు, గారెలు, వెల్లుల్లి కారం వంటి రకరకాల వంటకాలను ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తెలంగాణ, హర్యానా రెండు రాష్ట్రాలకు సంబంధించిన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థుల హర్యానా వేషధారణ చూపరులను కట్టిపడేసేలా చాలా బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంబటి శంకర్, సూరంపల్లి శ్రీనివాస్, మాందాడి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, మేకల పద్మ, న్యాతరి నాగమణి, ఏగోళం మాధవి, యాస నవ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



నగరంలోని వన్ టౌన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య తెలిపారు. నగరంలోని వీక్లీ బజార్,ముదిరాజ్ గల్లీలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో దాడి చేశారన్నారు. ఈ దాడిలో 10మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.66,410నగదు,10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం వన్ టౌన్ ఎస్ఎచ్ఓకు అప్పగించినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా సాయి చైతన్య బాధ్యతలు తీసుకున్న తరువాత పోలీసులు తమ దూకుడు పెంచారు. గత రెండు రోజుల క్రితం కమ్మర్ పల్లిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్నా ముఠాను అరెస్ట్ చేశారు. తాజాగా నగరంలో గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి 10 మందిని అరెస్ట్ చేశారు.

# చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

- చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్
- తెలంగాణ, హర్యానా సంస్కృతిని తెలియజేసేలా పిల్లలు తయారు చేసిన వంటకాలు
- భారతీయ సంస్కృతి ప్రతిబిమించేలా ప్రత్యేక వస్త్రధారణలో అలరించిన చిన్నారులు
- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:





చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, హర్యానా సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక వస్త్రధారణలో విద్యార్థులు పాఠశాలకు వచ్చి అందర్నీ అలరించారు. వారు తయారుచేసిన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. హర్యానా ఆహారపు అలవాట్లకు సంబంధించి దాదాపు 20 రకాల వంటకాలతో పాటు తెలంగాణ కు సంబంధించిన పిండి వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను పోల్చుకొని రెండు రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులు అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్, మూడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరై విద్యార్థుల వేషధారణ చాలా బాగుందని అన్నారు. వారు తయారు చేసిన వంటకాలను తిని చూసి విద్యార్థులను అభినందించారు. తెలుగు పదాలను హర్యానా భాషల్లోకి ట్రాన్స్లేట్ చేస్తూ మాట్లాడిన ఐదవ తరగతి విద్యార్థి సాత్విక్ ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందిస్తూ తన సొంత పెన్నుని బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఒక రాష్ట్రం గురించి మరో రాష్ట్రంలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. హర్యానాకు సంబంధించిన విషయాలు మనం నేర్చుకున్నట్లే.. మన తెలంగాణ పండగ బతుకమ్మ మరియు సంస్కృతి సంప్రదాయాలను వాళ్ల విద్యార్థులు కూడా నేర్చుకుంటారని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు మన రాష్ట్రం వరకే పరిమితం కాకుండా దేశమంతా తెలియాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, కొత్తూరి శ్రీధర్, రాకం రవి, కాపిల్ల నరేష్, అనిత, స్వప్న, మమత, జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# ఏ.ఐ ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన

**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా...**
**3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాల పెంపు లక్ష్యం**
**ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై**
**వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి...**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ...**





అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ఈ నెల 15 వ తేదీ నుంచి జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్య బోధన పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించామని, అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 15 నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని అన్నారు. ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఐ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి అందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారికి ఎఫ్ఎల్ఎం తో వచ్చే ఫలితాలను వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదవడం రాయడంలో ఎలాంటి ఇబ్బంది పడకుండా చూడడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. కంప్యూటర్లు ఇతర సామాగ్రి కోసం స్వచ్ఛంద సంస్థలను ఇతర సంస్థల నుంచి సహాయం తీసుకోవచ్చని తెలిపారు. అలాగే ఆయా జిల్లాల్లో అవసరమైన సామాగ్రి ఇతర పరికరాల వివరాలను తమకు పంపించాలని విద్యాశాఖ సెక్రటరీ సూచించారు.

# హోలీ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

అక్షర విజేత కృష్ణ



హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం, పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నవీద్ మాట్లాడుతూ హోలీ వేడుకల సందర్భంగా కృష్ణ మండలం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన, చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చిన, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కృష్ణ ఎస్ ఐ నవీద్ విజ్ఞప్తి చేశారు.

# ఎంపి అరవింద్ వల్లనే నవోధయ విద్యాలయం ఏర్పాటుకు అడ్డంకులు

నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముప్ప గంగారెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

కేంద్ర ప్రభుత్వం పసుపు రైతుల సంక్షేమం కోసం జిల్లాలో ఏర్పాటు చేశామని చెబుతున్న పసుపు బోర్డు ఎక్కడుందో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ అయిన తనకే తెలియదని ఇంకా రైతులకు ఎలా తెలుస్తుందని ముప్ప గంగారెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం విలేఖరులతో ఎఏంసీ చైర్మెన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులను పసుపు బోర్డు పేరిట మోసం చేసిందన్నారు. ఒకసారి స్పైస్ బోర్డు ఇప్పుడు పసుపు బోర్డు అని వంచించందన్నారు. జిల్లాలో పసుపు బోర్డు అని ప్రైవేట్ హోటల్ లో దానిని ప్రారంభించారని అందుకు రైతులను, మార్కెట్ కమిటిలను పిలువకుండా కేవలం పార్టీ కార్యకర్తలతో చేయించారన్నారు. ఎంపి అర్వింద్ పసుపు బోర్డు ఏర్పడిందని ఇక పసుపును క్వింటాళ్ కు రూ.15 వేల నుంచి 25 వేలకు కోనుగోళ్లు జరుగుతాయని హామీ ఇచ్చారని దానిని అమలు చేయాలన్నారు. ఇప్పటి వరకు పసుపు బోర్డు విది విధానాలు ఖరారు కాలేదని, పాలకవర్గం, అధికారుల నియమాకం జరుగలేదని ఒక్క రుపాయి బడ్జెట్ లో కేటాయించలేదన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి నవోధయ విద్యాలయంను రూరల్ నియోజకవర్గంలో సకల సౌకర్యాలు ఉన్న జక్రాన్ పల్లి ప్రతిపాధన చేస్తే జాతీయ రహదారికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కలిగోటను ఎంపి అరవింద్ ప్రతిపాధించడం వలననే అది ఎర్పాటు కాకుండా తీరస్కరణకు గురైందన ముప్ప గంగారెడ్డి ఆరోపించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిపై బిజెపి జిల్లాఅధ్యక్షుడు దినేష్ కులచారి చేసిన వాఖ్యలను ఖండించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే భూపతిరెడ్డిని దూషిస్తే చూస్తు ఉరుకోమని హెచ్చారించారు. బిజెపి నాయకులకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని దానికి పార్టి కార్యకర్తలమైన తామే సరిపోతమని ముప్ప గంగారెడ్డి అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో హెూళీని జరుపుకోవాలి

## పండగ వేళ అల్లర్లకు పాల్పడితే ఊపేక్షించం

## నిజామాబాద్ సీపీ సాయి చైతన్య




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఈ నెల 14న జరిగే హెూళి పండగను ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబసమేతంగా జరుపుకోవాలని నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య ప్రజలకు సూచించారు. గురువారం కమీషనరేట్ కార్యాలయంలో సిపి సాయి చైతన్య మిడియాతో మాట్లాడుతూ పోలిస్ కమీషనరేట్ పరిధిలో పోలిస్ యాక్ట్ 30 అమలులో ఉందని తెలిపారు. అందులో భాగంగా యాక్ట్ 22 ప్రకారం .. బహిరంగ ప్రాంతాల్లో ఇతరులను ఇబ్బందులు పెట్టడం,అసభ్యకరంగా ప్రవర్తించడం,అల్లర్లకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. హెూళీ సందర్భంగా ఆరోగ్యకరమైన సంప్రదాయ రంగులను వినియోగించాలని ఆయన అన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి మద్యాహ్నాం 12 గంటల వరకు వేడుక జరుపుకోవాలని చెప్పారు. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లటం,రంగు నీళ్లను పోయడం సరికాదని అన్నారు. బైక్‌లతో ర్యాలీలు చేయడం,రహదారులపై ఇష్టం వచ్చినట్లు తిరగడం చేయవద్దని హితవు పలికారు. హెూళీ పండగ నాడు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని,మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణం కావొద్దని అన్నారు. మహిళల పట్ల గౌరవంగా నడుచుకోవాలన్నారు. కమిషనరేట్ పరిధిలో సీసీటీవీ కెమెరాల నిఘా ఉంటుందని చెప్పారు. హెూళి పండగ నేపథ్యంలో గురువారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలను మూసివేసి శనివారం సాయంత్రం 6 గంటలకు తెరుస్తారని తెలిపారు. ఈ విషయంలో కఠినంగా నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని చట్టాన్ని అతిక్రమించేవారిపై చర్యలు తప్పవని తెలిపారు.

# వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి

... మూడవ రోజుకు చేరిన నిరసన దీక్ష



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ జరుగుతున్న నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలకు మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముత్యం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నాన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షులు కనుక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని,దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల మీద నిలబడకపోవడం సిగ్గు చేటన్నారు. ఆగస్టు 1 నాడు సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాదిగలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మోచి సంఘం అధ్యక్షుడు ముత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిర్మల్ గంగా ధర్, నిజామాబాద్ జిల్లా మోతీ సంఘం అధ్యక్షులు రాము, కమ్మర్పల్లి మోర్తాడ్ రాకాసిపేట్ డిచ్పల్లి ఆర్మూర్ కుల సభ్యులు ఆర్మూర్ లెదర్ మార్క్ అధ్యక్షులు రవి పాల్గొన్నారు.